
**కథ**

## "డాక్టర్‌గారిని పోలీసులు అరెస్ట్ చేశారట"
## "సిస్టర్ మధూహ ఆత్మహత్య చేసుకోబోయిందట"
## "డాక్టర్‌గారి అరెస్ట్‌కి, మధూహ ఆత్మహత్యకి ఏదైనా సంబంధం ఉందా? ఉంటే, ఏమిటా సంబంధం? అసలిదంతా ఎలా జరిగింది?! ఎప్పుడు జరిగింది? ఎందుకు జరిగింది?"



ఆకెళ్ళ విజయవాణి

రోజూ ఉదయం ప్రశాంతమైన చల్లని చిరుగాలితో నిండిపోయే హాస్పిటల్ ఈరోజు ఊహాగానాలతోను, సందేహాలతోను నిండిపోయింది.

ప్రతీ సంఘటన ముందు ఒక స్వార్థం ఎలా ఉంటుందో, సంఘటన తర్వాత కూడా దాని ఫలితం ఉంటుంది. అయితే అది కొన్నిసార్లు మంచి అయితే మరికొన్నిసార్లు చెడు అవుతుంది.

★ ★ ★

''మధూ... మధూ నీకేమైందే? అంతా ఏదేదో అంటున్నారు. ఆర్యూ ఓకే? అసలీ గొడవంతా ఏంటి?'' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు మధూహ ఫ్రెండ్స్.

''నాకేం మాయరోగమే! దుక్కలా ఉన్నాను. అలాంటి నన్ను పట్టుకొని నీకేమైంది? అంటున్నారంటే, మీకే ఏదో అయి ఉండాలి. మీకేమైందో చెప్పండి ముందర'' అంది మధూహ.

''మధూ! ఆర్యూ జోకింగ్? లేకపోతే ఏంటే! బయట అంతా 'ఏదో' చెప్పుకుంటున్నారు'' అంది వారిజ.

'''ఏదోనా...అంటే..?

''అదేనే! ఆ డాక్టర్ నిన్ను 'అల్లరి' చేయబోయాడట''

''అవును. చెయ్యాలనే చూశాడు'' అంది మధూహ.

''వాడి కన్ను నీమీద పడేలా నువ్వు ఏం చేశావే?'' అడిగింది ఆదుర్దాగా వారిజ.

''అదో పెద్ద స్టోరీలేవే''

''పెద్ద స్టోరీనా! అయితే నాకు తప్పక చెప్పాల్సిందే'' అంది వారిజ.

వారిజ, మధూహ ఇద్దరూ ఒకే హాస్పిటల్‌లో నర్సులుగా పనిచేస్తున్నారు. వాళ్ళిద్దరూ చిన్నప్పట్నుంచి గాఢమైన స్నేహితులు. చిన్నప్పుడు ఇద్దరూ ఉంటే ఒకే ఇంట్లో ఉండేవారు, తింటే ఒకే కంచంలో తినేవారు. నవ్వినా, ఏడ్చినా ఇద్దరూ కలిసే చేసేవారు.

ప్లస్ టూ కాగానే నర్స్ ట్రైనింగ్ చేసి, ఒక ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో జాబ్ చేస్తున్నారు. చిన్నప్పట్నుండీ వారిజ భయస్తురాలే! తనకు అన్యాయం జరిగినా, తనపట్ల ఎవరైనా వెకిలిగా ప్రవర్తించినా 'ఇదే'మని అడగకపోయేది అంత పిరికిది.

మధూహ ఇందుకు పూర్తిగా విరుద్ధం. తన విషయాల్లోనేకాక, ఇతరుల విషయాల్లోనైనా ఎక్కడైనా అన్యాయం కనిపిస్తే, వారికి అండగా నిలబడి వారి తరపున తాను పోట్లాడేది.

ప్రస్తుతం వారు పనిచేస్తున్న హాస్పిటల్ హైదరాబాద్ మధ్యలో ఉంది. వాళ్ళు చేరీ చేరగానే అక్కడి డాక్టర్‌గారి రాసలీలలు ఆలకించారు. నిజానికి ఆ హాస్పిటల్ డాక్టర్‌గారి భార్యది. కానీ, పనీపాటా లేని ఆమె భర్తే మొత్తం అజమాయిషీ చేసేవాడు. ఆమెకీ విషయాలన్నీ తెలుసో, లేక తెలిసీ భర్తను అదుపులో పెట్టుకోలేకపోతుందో, లోగుట్టు పెరుమాళ్ళకే ఎరుక.

ఓ రోజు డాక్టరుగారు కారిడార్లోంచి వస్తున్నారు.

కొందరు భయంతోను, మరికొందరు భక్తితోను విష్ చేస్తున్నారు. ఇంతలో మధూహ వంతు వచ్చింది.

''గుడ్మార్నింగ్ డాక్టర్'' అంది. అంతదాకా అందరికీ ''గుడ్మార్నింగ్... గుడ్మార్నింగ్'' అంటూ వెళ్తున్న డాక్టర్‌గారు వెనక్కి రెండు అడుగులేసి ''హాయ్'' అంటూ స్వీట్ స్మైలిచ్చాడు.

ఒళ్ళు మండింది మధూహకు. బలవంతాన తన కోపాన్ని దిగమింగుకుంది. అందరి కళ్ళలోనూ 'ఏంటీ కథ?' అన్న ప్రశ్న కదలాడింది.

మరొకరోజు తనకు ఎదురైన డాక్టర్‌గారితో ''గుడ్మార్నింగ్'' అంది మధూహ. ఆమెకు రెండడుగుల దూరంలో నిల్చొని, ''గుడ్మార్నింగ్ డార్లింగ్'' అన్నాడు లోగొంతుకతో.

'బాగా ముదిరిపోయింది వెధవకు. లెసన్ చెప్పాల్సిందే!' అనుకుంది కసిగా.

మధూహకి ఆ వారం నైట్ డ్యూటీ పడింది. డాక్టర్‌గారు రౌండ్స్‌కి వెళ్ళేప్పుడు ఎవరో ఒక నర్స్



కూడా ఉండాలి. ఏరికోరి మధూహానే పిలిచాడు ''రౌండ్స్‌కి వెళ్దాం రవ్వ...ని''.

తప్పుదుగనక అనుసరిం...ంది మధూహా. ఒక్కొక్క బెడ్ దగ్గరకి వె...్తా, పేషెంట్స్‌ని చూస్తున్నారు డాక్టర్‌గారు. ఆ హాస్పిటల్ రెండంతస్తులది. క్రింది వార్డ్ చూడ్డ... కాగానే పై వార్డ్‌కి వెళ్లాలంటే మెట్లున్నాయి. క...ి, మధ్యలో పెద్ద విశాలమైన హాలు ఉంది. హా... చివర మెట్లు.

మెట్లెక్కు-తుండగా జరిగిం...ా సంఘటన.

అకస్మాత్తుగా తన మీద తు...లి పడిపోబోయిన డాక్టర్‌గారిని పట్టుకుంది ...ధూహ. తర్వాత గాని అర్థం కాలేదు మధు...హకి, డాక్టర్‌గారు కావాలనే ఆ 'పని' చేసాడని... తాను పట్టుకున్న తన చేతిని వదలకుండా న...ొక్కేస్తున్నాడని. ఆ 'నలపడం'లో తనపట్ల గల ...ంశ్య స్పష్టంగా అర్థమవుతుంది. కానీ, తను అ...చి గీపెట్టినా ఎవ్వరికీ వినిపించదు. ఒకవేళ, తాను గోలపెట్టి, అందరినీ పిలిచినా, వాళ్ళం...దరూ వచ్చేలోపల డాక్టర్ ప్లేటు ఫిరాయిస్తే? అపుడు, అంతా తప్పుతనదే అంటారు. ఇప్ప...డెలా వీడికి బుద్ధి చెప్పటం?

అలా మధూహా ఆలో...చనల్లో ఉండగా, 'ఫ్లాష్'లా మెరిసిందో ఐడిం...గా.

''మీకు ప్రతిదీ తొంద...! ఇక్కడైతే ఏం బాగుంటుంది? రాత్రికి ...ా రూమ్ కొచ్చేయుండి'' అంది మైకంగా ...ాస్తూ. ఆ మైకం నుండి డాక్టర్ కోలుకునేలో...గా మెల్లగా జారుకుంది.

★ ★ ★

''... అదీ సంగతి!'' అం... మధూహా చెప్తున్న స్టోరి ఆపేసి ''అ...! సస్పెన్స్‌లో పెట్టకే..ఇంతకీ ఏం చేసావే' తొందరగా చెప్పవే బాబూ!'' అంది వారిజ.

''ఏముందీ..సింపుల్! రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో పబ్లిక్ ...లిఫోన్ నుండి పోలీసులకో ఫోన్ చేశా.

నేను రూమ్‌కొచ్చిన ...సేపటికే డాక్టర్ వచ్చాడు. శోభనం పెళ్ళి కొడుకులా షోగ్గా తయారై వచ్చాడు. కళ్ళల్లో కోరిక.తాలూకు ఎర్రని జీరలు. వచ్చి ...రడంతోనే తలుపు గడియ వేసేసాడు.

నేమా ఏమాత్రం అను...మానం రాకుండా ప్రవర్తించాను. అతని వేళ్ళు నా ...ంటిమీద ఆడుతుంటే ప్రపంచంలోకెల్లా అసహ్య...మైనదాన్నేదో చూసినట్లుగా ఫీలయ్యాను. కాసే...పు ఓపిక పడితే సరి! శాశ్వతంగా నాకు, మన స్త్రీ...లకు 'శని' వదులుతుందని భరించాను.

బయట వరండాలో [illegible] వంలో మునిగిన డాక్టర్ [illegible]ంచుకోలేదు. ఒక్కసారిగా జుట్టంతా విరబోసుకున్నాను. బొట్టంతా ముఖం నిండా చేసుకొని, గాజులను పగలగొట్టుకున్నాను. ఒకటి రెండు చోట్ల రక్తం రాసాగింది. బ్లౌజ్, చీర అస్తవ్యస్తంగా చేస్తున్న నన్ను చూసి డాక్టర్ బెదిరిపోయాడు.

వెంటనే అతన్ని కదలకుండా గట్టిగా పట్టుకొని అప్పుడు నోరు విప్పాను.

''హెల్ప్..హెల్ప్..నో..నో..డాక్టర్ ...నో..నో..హెల్ప్..హెల్ప్'' అంటూ గట్టిగా అరిచేసా.

అక్కడే ఉన్న పోలీసులు నా అరుపులు విని తలుపులు పగలగొట్టారు. ''డాక్టర్ మిమ్మల్ని రేప్ కేస్ క్రింద అరెస్ట్ చేస్తున్నాం''

''న్నో..నాకేం తెలీదు'' అన్నాడు డాక్టరు భయంతో.

''చూడండి! మీరు ఇంకా కట్టుకథలు చెప్పాలని చూడకండి.

ఎవరో సమయానికి ఫోన్ చేయబట్టి రాగలిగాం. లేకుంటే ఆ అమ్మాయి జీవితం మీ మూలంగా నాశనమైపోయేది. మీరు ఇంకేదైనా చెప్పదల్చుకుంటే కోర్టులో చెప్పుకోండి''

''కానిస్టేబుల్..అరెస్ట్ హిమ్''

దర్జాగా తిరిగిన డాక్టర్‌గారి చేతులకు బేడీలతో, ఛీత్కారాల మధ్య పోలీస్ జీప్ వెళ్ళిపోయింది.

చెప్పడం ఆపి, వారిజ వంక నవ్వుతూ చూసింది మధూహా.

''రేపు నువ్వు కోర్టులో ఎలా సాక్ష్యం చెబుతావే?'' ఆందోళనగా అడిగింది వారిజ.

''చచ్చినా ఈ కేస్ కోర్టు దాకా వెళ్ళదు.


ఎందుకంటే... '' అంటూ, అటు-ఇటు చూసి, ''వాళ్ళు నిజమైన పోలీసులు కాదు. వాళ్ళంతా నా క్లాస్‌మేట్స్. ఆ డాక్టర్‌కి బుద్ధి చెప్పాలని మేమాడిన నాటకం'' అంది పెద్దగా నవ్వుతూ.

సగం దూరం వెళ్ళాక, వదిలేయమని కాళ్ళావేళ్ళా పడుతున్న డాక్టర్ దగ్గర్నుండి 'పదివేలు' తీసుకొని చక్కాపోయారా 'దొంగ పోలీసులు'.

వారం రోజుల తర్వాత హాస్పిటల్‌లో కనిపించిన డాక్టర్‌తో 'గుడ్మార్నింగ్' అంది మధూహా న...ర్భంగా.

''గు..గుడ్మార్నింగ్ 'సిస్టర్'' అన్నాడు. '...' అనే పదాన్ని ఒత్తిపలుకుతూ.

✤



## యూత్ క్రేజ్

**టాలీవుడ్‌ని ఓ ఊపు ఊపి కమల్‌తో చెట్టాపట్టాలేసుకు తిరిగిన సిమ్రాన్ ఇప్పుడు తమిళ సినిమాల్లో నటిస్తూ యూత్‌ని ఉర్రూతలూగిస్తోంది. తెలుగు సినిమాల్లో ఉన్నంతకాలం మిగిలిన హీరోయిన్లని హడలు పుట్టించిన ఈ అందాలభామ గ్లామర్, పెర్‌ఫార్మన్స్ ఉన్న పాత్రల్ని ఎంచుకుంటోంది. ఇకనుంచి అవార్డులొచ్చే సినిమాల్లోనే నటించాలనుకుంటోందిట. బెస్టాఫ్‌లక్ సిమ్రాన్!**